**Plan for reviving "Pedda Cheruvu"**

Anjal Prakash, Executive Director of South Asia Consortitium for Interdisciplinary Water Resources Studies (SaciWATERs,) promised Kongara Raviryala that they would look into the matters for providing clean drinking water to the village and also would help in facilitating the dialogue between the village representatives and the government officials for reviving their "Pedda Cheruvu". On Wednesday, the team of SaciWATERs along with scientists from Bangladesh and Nepal visited the village. Talking to the villagers, Mr. Prakash informed that their organization has adopted the village and that they would take up programmes related to water resources and environmental protection. He conveyed that tree plantation and sanitation activities in the village would be taken up. The international delegates have sought out information on the lake and also questioned the farmers about their agricultural practices. SaciWATERs team – Sreoshi and Shaili, S. A.  Khan, Shahjahan, Rahman, other researchers from Bangladesh and Nepal, VWSC Committee President – S. Srinivas, Shivalingam, T. Srinivas, Lakshmaiah took part in the meeting.

# పెద్దచెరువు మరమ్మతులకు కృషి

- 'సాకి' వాటర్ ఫౌండేషన్ హామీ
- కొంగర రావిర్యాలను సందర్శించిన బంగ్లాదేశ్, నేపాల్ శాస్త్రవేత్తల బృందం

మహేశ్వరం, న్యూస్‌లైన్:

కొంగర రావిర్యాలలో సాగు, తాగు నీటి సమస్యలు పరిష్కరించేందుకు ప్రభుత్వంతో మాట్లాడి పెద్దచెరువుకు మరమ్మతులు చేయించేందుకు కృషి చేస్తామని సౌత్ ఏషియా కన్సార్టియం ఫర్ ఇంటర్ డిసిప్లినరీ (సాకి) జల వనరుల అధ్యయన సంస్థ డైరెక్టర్ అంజల్‌ప్రకాశ్ చెప్పారు. బుధవారం బంగ్లాదేశ్, నేపాల్ శాస్త్రవేత్తలతో కలిసి కొంగర రావిర్యాల గ్రామాన్ని సందర్శించారు. గ్రామస్తులతో అంజల్‌ప్రకాశ్ మాట్లాడుతూ గ్రామాన్ని తమ సంస్థ దత్తత తీసుకుందని, జల వనరుల పెంపుతో పాటు పర్యావరణ పరిరక్షణకు కార్యక్రమాలు చేపట్టనున్నామని చెప్పారు. పెద్దచెరువు పూడికతీత, మరమ్మతుల విషయాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకు వెళ్తామన్నారు. గ్రామంలో మొక్కలు నాటించడంతో పాటు పారిశుధ్యం మెరుగుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. అంతకు ముందు విదేశీ ప్రతినిధులు పెద్దచెరువు పరిస్థితుల గురించి, పంటల సాగుపై రైతులను ఆరా తీశారు. కార్యక్రమంలో సాకి ఫౌండేషన్ కో ఆర్డినేటర్ శ్రోయోషి శైలి, బంగ్లాదేశ్, నేపాల్ శాస్త్రవేత్తలు ఎస్.ఎ.ఖాన్, షాజహాన్, రెహమాన్, గ్రామ సాకి వాటర్ కమిటీ అధ్యక్షుడు ఎస్.శ్రీనివాస్‌తో పాటు శివలింగం, టి.శ్రీనివాస్, లక్ష్మయ్య, ఎస్.శ్రీనివాస్ పాల్గొన్నారు.



కొంగర రావిర్యాలలో సమావేశం నిర్వహిస్తున్న సాకి ఫౌండేషన్ బృందం


REAL ESTATE | SERVICES | WANTED

TOURS & TRAVELS

■ యాత్రలు రామేశ్వరం, కన్యాకుమారి, త్రివేంద్రం,తిరుపతి 9రోజులు 26 యాత్రలు భోజనంతో 2/2డీలక్స్ రూ.5850/-, 22/12 కొద్ది సీట్లు కలవు. శివా ట్రావెల్స్ శంకర్‌మఠ్.9133608050. [H-393109]

SERVICES

సిద్ధార్థ టైల్స్ & శానిటరి ప్రై.లి, హైదరాబాద్

మా వద్ద Johnson 12x18, 24x12 డిజిటల్ వాల్ మరియు 12x12, 24x24 డిజిటల్ ఫ్లోర్, వెట్రిఫైడ్ టైల్స్, వివిధ డిజైన్‌లలో,